


# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 229 | పేజీలు 12 | వేల 4/- | మంగళవారం 5 ఆగష్టు 2025

## విజన్‌తో పాలన..
## నాణ్యమైన జీవితం లక్ష్యం

**పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధికి నూతన దిశ: సీఎం చంద్రబాబు**

- రూ.5.42 లక్షల తలసరి ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ఏపీ
- ప్రతి శాఖకూ ఇండికేటర్లు తప్పనిసరి
- డేటాతో పాలన దిశగా అడుగులు
- నీతి ఆయోగ్ మాదిరిగా ప్రణాళికా శాఖ కీలక పాత్ర పోషించాలి
- 15నుంచి 700 ప్రభుత్వ సేవలు డిజిటల్ మోడ్‌లో అందుబాటులోకి
- జీవన ప్రమాణాలే అసలైన అభివృద్ధి
- ప్రకృతిని కాపాడుతూ ప్రగతికి పునాది వేసే సర్క్యులర్ ఎకానమీ దిశగా ఏపీ
- ఆర్టీఐ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనితీరు విశ్లేషణ
- ప్రతి కుటుంబాన్ని కేంద్రంగా పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలి
- జాతీయ-అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పాలనకు నవ దిశ
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు

## ముఖ్యమంత్రి చంద్రబాబు నేటి పర్యటన వివరాలు..

-11.15 గంటలకు సచివాలయానికి వెళ్తారు.

- 11.30 గంటలకు పీ4 పై సమీక్ష చేస్తారు.

- 12.30 గంటలకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు.

- మధ్యాహ్నం 3.00 గంటలకు చేనేత రంగంపై సమీక్షిస్తారు.

- సాయంత్రం 6.30 గంటలకు నివాసానికి చేరుకుంటారు.

# ఆదాయంకంటే ఆరోగ్యమే ముఖ్యం

## సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ



ఆదాయం కన్నా ఆరోగ్యం ముఖ్యం అనే సిద్ధాంతంతో... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యం పాలసీలో కీలకమైన మార్పులు తీసుకురానుంది. సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బార్ పాలసీ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిర్మితమైంది. మద్యం వలన కుటుంబాలు నాశనమవకూడదన్న దృక్కోణంతో, తక్కువ ఆల్కహాల్ కంటెంట్ గల మద్యం వినియోగానికి ప్రోత్సాహం, సామాజిక న్యాయానికి చోటిచ్చే 10% కోటా వంటి చర్యలు ఈ పాలసీలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇది ఆదాయానికి సంబంధించిన విధానం కాదు... ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే ప్రయత్నమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

- మద్యం పాలసీలో నూతన దిశ
- పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాలి
- బార్లకు లాటరీ విధానం
- గీత వర్గాలకు 10% కోటా
- ఇది ఆదాయ పాలసీ కాదు... ప్రజల ఆరోగ్య పాలసీ
- 12 జిల్లాలు ఇప్పటికే ఐడి లిక్కర్ ఫ్రీ
- ఎక్సైజ్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు

# అధికార భాష సంఘానికి మండలి వెంకట కృష్ణారావు పేరు



- భాషా పరిరక్షణకు జీవితమే అంకితం
- ఉప్పెన సమయంలో అమూల్య సేవలు
- తండ్రి బాటలో బుద్ధ ప్రసాద్
- తెలుగు మహాసభల ఘన ప్రారంభకర్త
- సాహిత్యం.. సేవ.. సమర్పణకు సంకేతం
- శతజయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు

# మోడల్ ఏపీకి బేస్ టీచర్లు



- ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని మంత్రి లోకేష్ ప్రశంస
- ఎంఈవో పోస్టుల్లో జడ్పి టీచర్లకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి
- పెన్షన్ సమస్య, బదిలీలు, మోడల్ స్కూళ్లపై వినతులు
- ఉపాధ్యాయుల ప్రతి సమస్యకు పరిష్కారం హామీ: లోకేష్
- నైతిక విలువలతో విద్యాభివృద్ధికి కలిసి పనిచేద్దాం

విద్యతో రాష్ట్రానికి కొత్త వెలుగు తెచ్చేందుకు ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారు. నూతన ఆలోచనలు, టెక్నాలజీతో ముందుకు సాగే మార్గంలో యువతకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. విద్యలో ఏపీని మోడల్ స్టేట్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయుల బలాన్ని, వినూత్నతను వినియోగించుకుంటామన్న ఆశయాన్ని మంత్రి నారా లోకేష్ వ్యక్తం చేశారు.

# ఆదాయంకంటే ఆరోగ్యమే ముఖ్యం

## - సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ



- మద్యం పాలసీలో నూతన దిశ
- పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాలి
- బార్లకు లాటరీ విధానం
- గీత వర్గాలకు 10% కోటా
- ఇది ఆదాయ పాలసీ కాదు... ప్రజల ఆరోగ్య పాలసీ
- 12 జిల్లాలు ఇప్పటికే ఐడి లిక్కర్ ఫ్రీ
- ఎక్సైజ్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, ఆగష్టు 4(ఎల్లో సింగం):** మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం అమ్మకాల ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చునన్నారు. మద్యం పాలసీని కేవలం ఆదాయ మార్గంగా మాత్రమే భావించొద్దని.. ప్రజల ఆరోగ్యాలు ప్రధానమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇళ్లు, ఒళ్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో ఆబ్కారీ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్‌కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో అమ్మకాలు పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో అమ్మకాలు తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ (ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు తెలిపారు.

# మోడల్ ఏపీకి బేస్ టీచర్లు

- ❑ ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని మంత్రి లోకేష్ ప్రశంస
- ❑ ఎంఈవో పోస్టుల్లో జడ్పీ టీచర్లకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి
- ❑ పెన్షన్ సమస్య, బదిలీలు, మోడల్ స్కూళ్లపై వినతులు
- ❑ ఉపాధ్యాయుల ప్రతి సమస్యకు పరిష్కారం హామీ: లోకేష్
- ❑ నైతిక విలువలతో విద్యాభివృద్ధికి కలిసి పనిచేద్దాం



**ఉండవల్లి, ఆగష్టు 4(ఎల్లో సింగం):** ప్రభుత్వ విద్యలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను మోడల్ స్టేట్ గా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో మాజీ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఎంఈవో పోస్టుల్లో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలుచేయాలని కోరారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేశారు. రాజకీయ జోక్యం లేకుండా ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి పారదర్శకంగా జరిగాయని, అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటుచేయడంపై ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు.

### ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఎవరూ ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఇకపై ఆయా జిల్లాల్లో జరిగే క్లస్టర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరవుతానని చెప్పారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని, అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోండూరు శ్రీనివాసరాజు, బొనిగెల హైమారావు, రాష్ట్ర క్రమశిక్షణా సంఘం ఛైర్మన్ చెరుకూరి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె.శ్రీనివాసరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎమ్.రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళు తుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**


1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# విజన్‌తో పాలన.. నాణ్యమైన జీవితం లక్ష్యం

## పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధికి నూతన దిశ: సీఎం చంద్రబాబు

- రూ.5.42 లక్షల తలసరి ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ఏపీ
- ప్రతి శాఖకూ ఇండికేటర్లు తప్పనిసరి
- డేటాతో పాలన దిశగా అడుగులు
- నీతి ఆయోగ్ మాదిరిగా ప్రణాళికా శాఖ కీలక పాత్ర పోషించాలి
- 15నుంచి 700 ప్రభుత్వ సేవలు డిజిటల్ మోడ్‌లో అందుబాటులోకి
- జీవన ప్రమాణాలే అసలైన అభివృద్ధి
- ప్రకృతిని కాపాడుతూ ప్రగతికి పునాది వేసే సర్క్యులర్ ఎకానమీ దిశగా ఏపీ
- ఆర్టీజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనితీరు విశ్లేషణ
- ప్రతి కుటుంబాన్ని కేంద్రంగా పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలి
- జాతీయ-అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పాలనకు నవ దిశ
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, ఆగష్టు 4(ఎల్లో సింగం):** విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి.
పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి.
ప్రజల కోసం.. విజన్ రూపొందించుకుని పర్యావరణం దెబ్బతినకుండా చూసుకుంటూ టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలన సాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి." అని సీఎం సూచించారు.

### ఉత్పత్తులకు విలువ జోడింపే కీలకం

"వివిధ రంగాల్లో రోజువారీగా మారే పరిణామాలకు.. మార్పులకు అనుగుణంగా కార్యక్రమాలు ఉండాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పుల మేరకు ప్రణాళికలు రూపొందించుకోవాలి. మన ఉత్పత్తులకు విలువ జోడింపు అనేదే కీలకం. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధానమైన అంశం. జీఎస్డీపీ వృద్ధి అయితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించగలం. వివిధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా కార్యాచరణ చేయాలి." అని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఉద్యాన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్ల రూపాయల జీవీఏ వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆక్వా అనుబంధ పరిశ్రమ ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల మేర జీవీఏ జోడించినట్టు అధికారులు వెల్లడించారు.

### రాష్ట్రంలో మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం

ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. "అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. బెటర్ సొసైటీ, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ తీసుకువచ్చేలా ప్రభుత్వ శాఖలు పని చేయాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు ఎలా నిర్దేశిస్తున్నారో పరిశీలించండి. ప్రతీ రంగంలోనూ ఏపీ ముఖ్య భూమిక పోషించాలి. గ్రామస్థాయి నుంచి కుటుంబం వారీగా పర్యవేక్షణ జరగాలి. లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం ఇచ్చే నిధులకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించండి. ప్రతీ కుటుంబం తాలూకు ఆర్థిక, ప్రజారోగ్య వివరాలు నమోదు కావాలి. ఫారెస్టు గ్రీన్ కవర్, ఎయిర్ క్వాలిటీ, తలసరి విద్యుత్ వినియోగం ఇలా అన్ని అంశాలను ఆయా శాఖలు నమోదు చేయాలి. కేవలం ఆదాయం, సంపద సృష్టికి మాత్రమే పరిమితం కావొద్దు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### ప్రతీ విభాగానికీ ఓ ఇండికేటర్

"వివిధ రంగాల్లో ఫలితాలను సాధించేందుకు ఏ ప్రమాణాల్ని నిర్దేశించుకున్నారనేది కూడా కీలకం. ప్రస్తుతం అవేర్ ద్వారా 42 అంశాలను కొలుస్తున్నాం... వివిధ ప్రభుత్వ శాఖలు కూడా ఇదే స్థాయిలో ప్రమాణాలు నిర్దేశించుకుని ఇండికేటర్లు ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్, రవాణా, జలవనరులు, పరిశ్రమలు, స్వచ్ఛాంధ్ర ఇలా అన్ని విభాగాలూ ఇండికేటర్లను నిర్దేశించుకోవటం ద్వారా మెరుగైన జీవన ప్రమాణాల్ని సాధించే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాణాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం అందించే 700 సేవలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలి. కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి." అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.




## ఆదోని ప్రభుత్వ హైస్కూల్‌లో ..

# 'నో అడ్మిషన్' బోర్డు

ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం


**అమరావతి, ఆగష్టు 4(ఎల్లో సింగం) :** కర్నూలు జిల్లా ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టిన విషయం తెలిసి చాలా ఆనందించానని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. 1,725 మంది విద్యార్థులున్న ఆ స్కూల్లో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్లు అయిపోయాయని తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నా... మా పిల్లాడిని ఒక్కడిని చేర్చుకోండి సార్ అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామంటున్న హెడ్మాస్టర్ ఫయాజుద్దీన్, టీచర్లు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి స్కూల్లో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ను తీర్చిదిద్దే రథసారథులు అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



## అధికార భాష సంఘానికి..

# మండలి వెంకట కృష్ణారావు పేరు

- భాషా పరిరక్షణకు జీవితమే అంకితం
- ఉప్పెన సమయంలో అమూల్య సేవలు
- తండ్రి బాటలో బుద్ధ ప్రసాద్
- తెలుగు మహాసభల ఘన ప్రారంభకర్త
- సాహిత్యం.. సేవ.. సమర్పణకు సంకేతం
- శతజయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు




**విజయవాడ, ఆగస్టు 4(ఎల్లో సింగం):** తెలుగు భాష కోసం అహర్నిశలు కృషి చేసిన మండలి వెంకట కృష్ణారావు పేరును అధికార భాష సంఘానికి పెడతాం. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు. దివిసీమ ఉప్పెన సమయంలో ఆయన చేసిన సేవలు మరిచిపోలేనివి. మహాత్ముని ఆశయాలను తూచా తప్పకుండా పాటించిన వెంకట కృష్ణారావు మనందరికీ స్ఫూర్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."నేను ఈ కార్యక్రమానికి రావడానికి ఓ ముఖ్య కారణం ఉంది. నేటి తరానికి విలువలతో కూడిన రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియాలి. 1978-1983 మధ్య కాలంలో మండలి వెంకట కృష్ణారావుతో ఎమ్మెల్యేగా కలిసి పని.చేసే అవకాశం నాకు వచ్చింది. విలువలతో కూడిన రాజకీయాలు, సేవాభావంతో పనిచేసిన నాయకత్వాన్ని ఒకప్పుడు చూశాం. ఇప్పుడు పూర్తిగా విలువలు పడిపోయాయి. అడ్డదారుల్లో డబ్బు సంపాదించడమే ధ్యేయంగా ఉంటున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా పాటించిన మండలి వెంకట కృష్ణారావు మహాత్మునికి నిజమైన వారసుడు." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### గజానికో దిగ్గజం

సాహితీ, సాంస్కృతిక, రాజకీయ, సినీ రంగాలకు ఈ కృష్ణా తీరం వేదిక. దేశానికి మహామహులను అందించిన గడ్డ ఇది. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, చంద్ర రాజేశ్వరావు, కెఎల్ రావు వంటి రాజకీయ ఉద్దండులు ఇక్కడ పుట్టిన వారే. కృష్ణా పత్రిక వ్యవస్థాపకులు ముట్నూరు కృష్ణారావు, ఆంధ్ర పత్రిక కాశీనాథుని నాగేశ్వరరావు, పత్రికా ప్రముఖులు నార్ల వెంకటేశ్వరావు,ఈనాడు రామోజీరావు, నపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ, బ్రిటిష్ కాలంలో ఇండియా క్రికెట్ టీం కెప్టెన్ గా ఆడిన సికె నాయుడు ఈ జిల్లాలోనే జన్మించారు. అలాగే సంఘ సంస్కర్త త్రిపురనేని రామస్వామి, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, అయ్యదేవర కాళేశ్వరావు, గోరా వంటి మహనీయులు ఈ గడ్డపైనే పుట్టారు. వీరంతా నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని సీఎం చంద్రబాబు అన్నారు.

### ఉప్పెనను మించిన సాయం

"1977 నవంబర్ 19వ తేదీన దివిసీమలో వచ్చిన ఉప్పెన 12 వేల మంది ప్రాణాలు తీసింది. లక్షల మందిని నిరాశ్రయులను చేసింది. దేశ చరిత్రలోనే ఇలాంటి ఉప్పెన చూడలేదు. నాటి ప్రళయంలో ప్రజలను ఆదుకోవడంతో పాటు, ఆ తరువాత కాలంలో ప్రజలకు కనీస అవసరాలు అందించడంలో వెంకట కృష్ణారావు అందించిన సేవలను సమాజం ఎప్పటికీ మరిపోలేదు. తుఫానులో ప్రాణాలకు తెగించి అనాథ పిల్లలను రక్షించారు. ఉప్పెన అనంతరం వేలాది శవాలతో నిండిన ఆ ప్రాంతంలో ఆయన పర్యటించి శవ దహన కార్యక్రమాలు చేశారు. ఆయన పిలుపుతో అనేక సంస్థలు, వ్యక్తులు తరలి వచ్చి నాడు దివిసీమ బాధితులకు సాయంగా నిలిచారు. దేశ విదేశాల సహాయంతో పునర్నిర్మాణ పనులు చేపట్టేలా చూశారు. పక్కా ఇళ్లు, కరకట్టలు, షెల్టర్లు నిర్మించారు. దివిసీమ ఉప్పెన బాధితులను ఆదుకోవడాడానికి నాడు ఎన్టీఆర్ జోలె పట్టి విరాళాలు సేకరించారు. నేను కూడా ముఖ్యమంత్రిగా 1996లో సూపర్ సై క్లోన్ చూశాను. ఆ రోజు ఉభయ గోదావరి జిల్లాలు, అతలాకుతలం అయ్యాయి. విశాఖలో హుద్ హుద్ సమయంలోనైతే పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకూ అక్కడే ఉండి పనిచేశాను.

### మండలి జీవితం పేదలకు అంకితం

మచిలీపట్నం హిందూ కాలేజీలో బీఏ చదివిన కృష్ణారావు విద్యార్థి దశలోనే ఖద్దరు ధరించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడడమే కాకుండా.. నిరుపేద విద్యార్థులకు సాయం చేసేవారు. పుస్తకాలు, దీపాల కోసం కిరోసిన్ సేకరించి పేద విద్యార్థులకు సాయం చేశారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి.. యువ నాయకుడిగా పేదల సేవలో తరించారు. 1945లో జిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదే ఏడాది ముంబైలో మహాత్మా గాంధీని కలిశారు. 1948-52 మధ్య కృష్ణా జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడిగా పనిచేశారు. 1952లో నాడు రాయలసీమ కరవులో విరాళాలు సేకరించి సాయం చేశారు. కృష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పని చేశారు. అంతే కాదు సముద్రపు ఒడ్డునున్న భూమిని సాగులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. దీంట్లో భాగంగా 15 వేల ఎకరాలను సాగులోకి తెచ్చి.. పేదలకు అందేలా చేశారు. దివి, కైకలూరు తాలూకాలో 50,000 ఎకరాల బంజరు భూమి పేదలకు పంచిపెట్టేలా కృషి చేశారు. సహకార సంఘాల ద్వారా వ్యవసాయాభివృద్ధి చేసేలా ప్రోత్స హించి. 30 వేల ఎకరాల భూమిని సాగులోకి తెచ్చి, 11 వేల కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి మండలి అని సీఎం చంద్రబాబు అన్నారు.

### తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి

తెలుగు భాష అభివృద్ధికి మండలి ఎంతో పాటుపడ్డారు. 1957లో ఏప్రిల్లో ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభలను హైదరాబాదులో అద్భుతంగా నిర్వహించారు. ప్రపంచ తెలుగు సంఘాల ప్రతినిధులను ఒక వేదిక మీదకు తెచ్చిన ఘనత మండలిదే. చట్టసభల్లో ప్రతినిధిగా ఉన్నా.... సమాజ సేవలో బిజీగా ఉన్నా.. తెలుగు భాషపై మండలి కృష్ణారావు మమకారాన్ని వీడలేదు. తెలుగు భాషా సంస్కృతి సేవలో తరించారు. ప్రథమ, ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహించారు. అంతర్జాతీయ తెలుగు సంస్థ, విదేశాంధ్ర సేవా కేంద్రాలను స్థాపించారు. 1981లో అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్యక్షులుగా నియమితులైన ఆయన.. కౌలాలంపూర్లో రెండవ ప్రపంచ తెలుగు మహా సభలను నిర్వహించారు. పీవీ మంత్రివర్గంలో ఆయన సాంఘిక సంక్షేమ, సహకార శాఖల మంత్రిగా, జలగం వెంగళరావు మంత్రివర్గంలో విద్యా, సాంస్కృతిక శాఖా మంత్రిగా పనిచేశారు. అలగే మండలి విద్యా రంగంలో అనేక సంస్కరణలు తెచ్చారు. మేధావుల సూచనలతో విద్యా శాఖను పునర్ వ్యస్థీకరించారు. వరంగల్ కాకతీయ యూనివర్శిటీ, గుంటూరులో నాగార్జునా యూనివర్శిటీల స్థాపనకు కృషి చేశారు. నిజాం కాలేజీ గ్రౌండ్స్ లో 1974 లో వారం రోజుల పాటు అఖిల భారత తెలుగు సాంస్కృతికోత్సవాలను నిర్వహించి.. అధికార భాషా సంఘం నెలకొల్పేందుకు కారణమయ్యారు." అని సీఎం చంద్రబాబు కొనియాడారు.

### తండ్రి బాటలోనే తనయుడు

"మండలి వెంకట కృష్ణారావు తనయుడు బుద్ధ ప్రసాద్ కూడా తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తున్నారు. ఆదర్శవంతమైన రాజకీయాలు చేస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి గురించే ఆలోచన చేస్తున్నారు. తండ్రిలాగే తెలుగు భాషోద్యమానికి తన వంతు సేవ చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం మా బాధ్యత. దీంతో పాటు నేటి తరానికి విలువలు తెలియాలి. అందుకోసమే గరికపాటి నరసింహారావు గారిని ప్రభుత్వ సలహాదారులు ఉండమని కోరాను. కానీ ఆయన సున్నితంగా తిరస్కరిస్తున్నారు. ఈ సందర్భంగా మరోసారి దీనిపై ఆయన ఆలోచన చేయాలని కోరుతున్నాం. మండలి వెంకట కృష్ణారావు స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.





# ప్రజల ఆశీర్వాదంతోనే సంక్షేమ పాలన సాధ్యం

**-సీఎం చంద్రబాబు తోనే స్వర్ణాంధ్ర సాకారం**
**-కాజులూరు మండలంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్**

కాజులూరు, ఆగస్టు 4 ఎల్లో సింగం
ప్రజల ఆశీర్వాద బలంతోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెట్టింపు స్థాయిలో సంక్షేమ పాలన అందించారని, ఇక మీదట కూడా రెట్టింపుగా సంక్షేమ పాలన కొనసాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం నియోజవర్గంలోని కాజులూరు మండలంలోని అంద్రంగి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మంత్రి సుభాష్ తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఆయా గ్రామాల్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా, ప్రజల ఆశీర్వాద బలంతో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. వైకాపా గత ఐదేళ్ల దందాలు, అరాచకాలు, మోసాలు, ఆక్రమణలతో ప్రభుత్వ సమయాన్ని వృథా చేసింది చాలక, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు ఫలించవన్నారు. కూటమిని ఆదరించినందుకు ఏడాది పాలనలోనే ప్రజలకు మంచి చేశామన్నారు. రాష్ట్రంలో కూటమి పాలనలో, చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.రాష్ట్రంలో కూటమి పాలనలో, చంద్రబాబు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, మండల అధ్యక్ష,



కార్యదర్శులు పలువురు కూటమి పార్టీ నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు, బూత్ క్లస్టర్ ఇంచార్జిలు, డీసీలు, అనుబంధ సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడశిశువును కాపాడుదాం-సృష్టిని రక్షిద్దాం

వాయల్పాడు ఎల్లో సింగం
ఆడ శిశువును కాపాడుదాం. సృష్టిని రక్షిద్దాం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు.మండలం కేంద్రం లోని గండ బోయన పల్లి లోని అంగన్వాడీ కేంద్రం లో తల్లులకు, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి. టి ) పై డి. ఎమ్. హెచ్. ఓ. ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుచు మన జిల్లా లో లింగ నిష్పత్తి 926ఉందని



అనగా 1000మంది బాలురకు 926మంది అమ్మాయిలు ఉన్నారని తెలిపారు. ఆడ పిల్ల ఐన మగ బిడ్డ ఐనా సమానంగా చూడాలని వ్యత్యాసం చూపరాదనీ అన్నారు. గర్భిణీ సమయం లో స్కానింగ్ కేవలం పిండ ఆరోగ్య పరిస్థితి కోసం మాత్రమే చేస్తారణి తల్లులు గమనించగలరు అన్నారు. గర్భం లో పెరిగే పిండం యొక్క లింగం ఆడ లేదా మగ అని తెలుసుకోవడం చట్ట రీత్యా నేరం అన్నారు. అలా లింగం చెపినట్లయితే చట్ట రీత్యా ఇందులో పాల్గొన్న అందరు చట్ట రీత్యా శిక్షర్హులు అన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ. అరుణ, పర్యవేక్షకులు భానుబి, హెల్త్ సెక్రటరీ రాణి, అంగన్వాడీ టీచర్స్, ఆశాకార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు




చిత్తూరు (ఢిల్లీ) ఆగస్టు 4/ఎల్లో సింగం
లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను, సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలిసారు.. దుశ్శాలువాతో సత్కరించారు.అనంతరం తిరుమల శ్రీవారి ప్రతిమను అందజేసి గౌరవించారు. అలాగే లోక్ సభను సమర్థవంతంగా నిర్వహిస్తున్న స్పీకర్ ఓం బిర్లాకు అభినందనలు తెలియజేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

# గౌరవరం హెడ్ రెగ్యులేటర్ నుంచి కంచల ఏటూరు మేజర్ కాలువలకు జలహారతి

జగ్గయ్యపేట ఎల్లో సింగం
ఎన్టీఆర్ జిల్లాలోని గౌరవరం హెడ్ రెగ్యులేటర్ నుంచి కంచల ఏటూరు మేజర్ కాలువలకు నీటి విడుదల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,శాసనసభ్యులు తంగిరాల సౌమ్య , ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం , జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ , పాల్గొన్నారు.ఈ సందర్భంగా జల హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రైతులకు సాగునీరు అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కాలువల నీటి విడుదలతో స్థానిక రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, పంటల ఉత్పాదకత పెరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. నెట్టెం రఘురాం మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఈ కార్యక్రమం ఆ దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ, సాగునీటి సౌకర్యం రైతుల జీవనోపాధికి కీలకమని, ఈ ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి ఈ నీటి విడుదల కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్పి యంత్రాంగం అధికారులు, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, డిసి చైర్మన్లు, స్కిన్ ప్రెసిడెంట్లు, స్థానిక నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జల హారతిని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం రైతులకు నీటి సౌకర్యాన్ని మెరుగుపరచడంతో పాటు, ప్రాంతీయ వ్యవసాయ అభివృద్ధికి ఊతం ఇచ్చే ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది.





## ఐనంపూడి కేశవ నారాయణ కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ..



నందిగామ ఎల్లో సింగం
నందిగామ పట్టణ సీఎం రోడ్ నందు సోమవారం నాడు ఐనంపూడి కేశవ నారాయణ పెద్దకర్మ కార్యక్రమమునకు కుటుంబ సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అన్నదాత సుఖీభవ చెల్లింపులపై కలెక్టర్ సమీక్ష

## కేటగిరీల వారీగా చెల్లింపులు కానీ వాటిపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి - కలెక్టర్ పి. ప్రశాంతి



రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ యోజన కింద జిల్లాలో తొలివిడతలో లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంపై, కొన్ని కేటగిరీల్లో నిధులు జమ కాకపోవడంతో వాటి గురించి సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, వ్యవసాయ, రెవెన్యూ, సాంకేతిక శాఖల అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, కొంతమంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కాకపోవడం నేపథ్యంలో ఫెయిల్డ్ కేటగిరీలను స్పష్టంగా గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీ, రైతు సేవా కేంద్రాల వారీగా పరస్పర పొంతన లేని వివరాలు గుర్తించి, వాటిపై ఆధారితంగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫెయిల్డ్ కేటగిరీ క్రింద గుర్తించబడిన వాటిలో ఆధార్ వివరాలు సరిపోలకపోవడం, బ్యాంకు ఖాతా అమాంతం లేకపోవడం, ఎన్‌పీసీఐ పేమెంట్ పెండింగ్ , మరణించిన లబ్ధిదారులు , తాత్కాలిక భూ యాజమాన్య ధృవీకరణ పత్రం భూ వివాదాలు , సర్వే కాని భూములు , జాయింట్ ఎల్పీఎం లావాదేవీలు వంటివి కారణాలు గుర్తించినట్లు తెలిపారు. ఈ లోపాలను తహసీల్దార్ స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, అందులో నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మరణించిన లబ్ధిదారుల వారసులు మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాలలో రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖల సమన్వయంతో రికార్డు పరిశుద్ధి (%ాబతీఅటఅఎ్‌అశీఅ%) త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. తొలి విడతలో వివిధ కారణాల వల్ల నిధులు పొందలేని అర్హులైన రైతులకు, రెండో విడత నిధులు విడుదల సమయంలో రెండో విడతతో పాటు మొదటి విడత చెల్లింపులు కూడా కలిపి రెండో విడతతో పాటు మొదటి విడత చెల్లింపులు కూడా కలిఎజమ చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. రైతుల ఖాతాల్లో నిధులు ఎందుకు జమ కాలేదన్న విషయాన్ని సర్వే నంబర్ వారీగా స్పష్టంగా విశ్లేషించి, అన్ని వివరాలతో గ్రామ పంచాయతీ, ఆర్ ఎస్ కె వారిగా కూడిన నివేదిక సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ఈడీఎంసీ సతీష్, పెరవలి, రాజమండ్రి రూరల్, గోకవరం, రాజానగరం తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న

# సేవా కార్యక్రమాలు




నందిగామ ఎల్లో సింగం

చిరస్మరణీయంగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో, సమాజానికి ఉపయుక్తమైన నైపుణ్యాలను అందించాలనే సంకల్పంతో, జ్యూట్ బ్యాగ్ తయారీ మరియు ప్రింటింగ్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , సోమవారం సత్య సాయి సేవా సమితి కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఇలాంటి శిక్షణా కేంద్రాలు యువతకు ఆత్మనిర్భరత సాధించడానికి దోహదపడతాయి. పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండే జ్యూట్ బ్యాగుల తయారీ ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, సేవా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉచిత శిక్షణ ద్వారా మహిళలు మరియు యువతకు నూతన అవకాశాలు లభించనున్నాయి. ఇది స్థానిక సమాజ అభివృద్ధికి తోడ్పడే అనుబంధ చర్యగా భావించబడుతుంది.

సత్యసాయి సేవా సమితి ఎల్లప్పుడూ నిస్వార్థ సేవకు మారుపేరు. ఈ శిక్షణ కేంద్రం ప్రారంభం ద్వారా వారి సేవా యాత్రకు మరో గొప్ప మెట్టు చేర్చారు. పేదరిక నిర్మూలన (పూర్ టు రిచ్) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా పి 4 విధానానికి శ్రీకారం చుట్టారు దానిని శ్రీ సత్యసాయి సేవా సమితి వారు సృజనాత్మక సద్గుణంతో ఇద్దరు పేద విద్యార్థులను మార్గదర్శకులుగా దత్తత తీసుకోవడం జరిగినది ఈ విధానాన్ని ప్రోత్సహిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రేరణత్మకంగా నిలిచిన సత్యసాయి సేవా కమిటీ సభ్యులను పేరుపేరునా మనస్ఫూర్తిగా అభినందించిన తంగిరాల సౌమ్య . త్వరలో నూతనముగా పెళ్లి చేసుకోనున్న పేద నూతన వధూవరులు సతీష్, ఆకాంక్ష సత్యసాయి సేవా సమితి వారి ద్వారా 40,000 రూపాయల ఆర్థిక సహాయము గృహోపకరణ సామగ్రిని కమిటీ సభ్యులు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతులమీదుగా వారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి,మహిళలు సత్యసాయి సేవా సమితి కమిటీ సభ్యులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలి



మచిలీపట్నం, ఎల్లో సింగం

జిల్లాలో వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం సమకూర్చిన సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అధికారులను గీతాంజలి శర్మ అధికారులు ఆదేశించారు. సోమవారం సాయంత్రం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిఎస్ఆర్ నిధుల వినియోగం పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో నీటి నిలువ నిర్మాణాలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాల కోసం 8.59 కోట్ల రూపాయల వ్యయంతో 53 పనులు మంజూరు చేయగా అందులో 35 పనులు పూర్తయ్యాయని, మరో 14 పనులు పురోగతిలో ఉన్నాయని, 4 పనులు ఇంకా మొదలుపెట్టలేదన్నారు. ఏపీ ఈడబ్ల్యూ ఐడీసీ ద్వారా వివిధ పాఠశాలలు లో మౌలిక సదుపాయాల కల్పన కోసం 8.88 కోట్ల రూపాయల వ్యయంతో 21 పనులు మంజూరు చేయగా అందులో 13 పనులు పూర్తయ్యాయని, 6 పనులు పురోగతిలో ఉండగా 2 పనులు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 3 కోట్ల వివిధ పాఠశాలలు లో మౌలిక సదుపాయాల కల్పన కోసం 8.88 కోట్ల రూపాయల వ్యయంతో 21 పనులు మంజూరు చేయగా అందులో 13 పనులు పూర్తయ్యాయని, 6 పనులు పురోగతిలో ఉండగా 2 పనులు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో 7 పనులు మంజూరు కాగా అందులో ఇప్పటివరకు 3 పనులు పూర్తయ్యాయని, మరో 2 పనులు పురోగతిలో ఉన్నాయని, 2 పనులు ఇంకా మొదలు పెట్టలేదన్నారు. మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ భీమరాజు, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, ఆర్డబ్ల్యూఎస్ నటరాజు, ఐ సి డి ఎస్ పిడి ఎంఎన్ రాణి, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి ఈఈ రాయన్న తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలి

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్



మచిలీపట్నం, ఎల్లో సింగం

ఆగస్టు 15న నిర్వహించబోయే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు నిర్వర్తించవలసిన విధులను వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు కవాతు మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ కార్యక్రమం రోజున వారికి అందించే ప్రశంస పత్రాల విషయంలో గందరగోళాన్ని నిరోధించేందుకు ముందుగానే వారు సిద్ధంగా ఉండేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అభివృద్ధిని ప్రతిబింబించేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన ఉండాలన్నారు. అదేవిధంగా జిల్లా సాధించిన ప్రగతిని వివరించేలా కూడా స్టాల్ ను ఏర్పాటు చేయాలని సిపిఓ కు సూచించారు. దేశభక్తిని చాటే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అదేవిధంగా ఈ సారి విద్యార్థులను కవాతులో భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమానికి ఎలాంటి అవరోధం కలగకుండా రెయిన్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్నాక్స్, తాగునీరు అందించే విధంగా రెయిన్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్నాక్స్, తాగునీరు అందించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డిఓ కే స్వాతి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, మెప్మా, డ్వామా, ఐసిడిఎస్, డి ఆర్ డి ఏ పీడీలు సాయిబాబు, ఎన్ వి శివప్రసాద్, ఎం ఎన్ రాణి, హరిహరనాథ్, అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, డీఈవో రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షేక్ షాహిద్ బాబు, సిపిఓ ఎస్ భీమరాజు, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులు నాగరాజ, చిన్న నరసింహులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైవే ప్రాజెక్టులకు వేలకోట్ల రూపాయల నిధులు మంజూరు అవ్వడంపై హర్షం



**విజయవాడ, ఎల్లో సింగం**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్( చిన్ని),వల్లభనేని బాలశౌరి కృషి వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి హైవే ప్రాజెక్టులకు వేలకోట్ల రూపాయల నిధులు మంజూరు అవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డేవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్( చిన్ని) ,వల్లభనేని బాలశౌరి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.వీరంకి వెంకట గురుమూర్తి,లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో రహదారులకు మోక్షం సీఎం సాబ్ అడిగిన వెంటనే రూ. 26వేల కోట్ల ప్రాజెక్టులకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గ్రీన్సిగ్నల్ ఏడాదిలో మరో రూ.1లక్ష కోట్లతో హైవే ప్రాజెక్టులు మంజూరు చేస్తామంటూ నితిన్ హామీ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఇచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, ఎంతో అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు వాటిని సరిచేస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోను అభివృద్ధిపథంలోకి తీసుకువస్తూ దేశంలోనే ఏపీని మొదటిస్థానంలో నిలిపేందుకు విజనరీ నాయకుడు, నిత్యశ్రామికుడై కృషి చేస్తున్నారని కొనియాడారు. శనివారం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ తో కలిసి రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సంగతి విధితమే. ఈ క్రమంలో జరిగిన సభలో కేంద్రమంత్రి గడ్కరీ మాట్లాడుతూ.. ఏపీ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ తరుణంలో వేదికపై సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని భారీ హైవే ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తూ చేసిన ప్రకటనకు గడ్కరి సానుకూలంగా స్పందించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో రహదారులకు మోక్షం లభిస్తోందన్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ రహదారిని ఆరు లైన్లుగా మార్పు చేస్తామని, అందుకు రూ.6700ల కోట్లు ఖర్చు చేయనున్నట్టు కేంద్రమంత్రి ప్రటించారన్నారు. విజయవాడ-మచిలీపట్నం రోడ్డును ఆరులైన్లుగా మార్పుచేసి రూ. 2600 కోట్లతో అభివృద్ధి చేస్తామని ప్రకటించటం ముదావహమన్నారు. అదేవిధంగా, రూ.2605 కోట్లతో వినుకొండ-గుంటూరును నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు, రూ. 2వేల కోట్లతో గుంటూరు-నిజాంపట్నం రోడ్డును నాలుగు లైన్లుగా చేసి అభివృద్ధిపరచేందుకు, బుగ్గకయిప-గిద్దలూరు రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా మార్పుచేసి రూ. 4200 కోట్లు ఖర్చు చేసేందుకు, ఇక ఆకివీడు-దిగమర్రు రోడ్డు ను నాలుగు లైన్ల రోడ్డుగా మార్పు చేసేందుకు రూ.2500 కోట్లు ఖర్చుచేయనున్నారని, పెడన లక్ష్మీపురం రోడ్డును నాలుగు రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు రూ. 4,200 కోట్లు ఖర్చు చేయనున్నామని, ముద్దనూరు కడప రోడ్డును రూ.1182 కోట్లతో నాలుగు రోడ్లుగా మార్పు చేసేందుకు కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఇవికాకుండా హైదరాబాద్-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే కూడా మంజూరు చేశారని, ఇది ఎంతో ఆనందదాయకమన్నారు. వీటికితోడు ఏడాదిలో మరో రూ. 1లక్ష కోట్లతో హైవే ప్రాజెక్టులను మంజూరు చేయనున్నట్టు సభావేదికపై నుంచి కేంద్రమంత్రి గడ్కరీ ప్రకటించటం కేంద్ర ప్రభుత్వం ఏపీకి ఇస్తున్న ప్రాధాన్యత తేటతెల్లమవుతోందన్నారు. పరిపాలనాదక్షుడైన చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగడం ఎంతో సంతోషకరమన్నారు. ఏపీకి లక్షలాది రూపాయల హైవే ప్రాజెక్టులను మంజూరు చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి, అందుకు కృషిచేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్, వల్లభనేని బాలశౌరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదన్ రావు, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, నాయకులు గొల్లపూడి నాగేశ్వరావు, బత్తుల దుర్గారావు, కోడూరు ఆంజనేయ వాసు, మాదు శోభన్, కందుల కృష్ణ, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ మతిన్, గుమ్మడి వెంకటేశ్వరరావు,మన్నెం పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల విశిష్టత ను చాటిచెప్పండి

**-చనుబాలుకు మించిన ఔషధం లేదు**

**-జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**విజయవాడ, ఎల్లో సింగం**

పుట్టిన నాటి నుండి తల్లి పాలుఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అని చనుబాలుకు అవసరమైన ఔషదంమరోకటి లేదనే విషయాన్ని ప్రజలలో అవగాహన కల్పించేలా వారోత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగాసోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వారోత్సవాల పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టిన నాటి నుండే బిడ్డకు తల్లి చనుబాలును తప్పక అందించాలన్నారు. తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని రోగనిరోధక శక్తి అధికంగా ఉండే తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమన్నారు. తల్లిపాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించే వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. పాలు యివ్వటం వల్ల మహిళలలో సౌందర్యం తగ్గుతుందనే అపోహను తొలగించాలన్నారు. తల్లిపాలలో ఉండే పోషకాలు తల్లి బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. తల్లిపాలు మాత్రమే నవజాత శిశువులకు అయోడిన్ పొందేందుకు ఏకైక మార్గమన్నారు. శిశు మరణాలు, మెంటల్ రిటార్డేషన్, కుంగిపోయిన ఎదుగుదల ఎండిమిక్ గాయిటర్ హైపోథైరాయిడిజం మొదలైన వాటి ప్రమాదం నుండి తల్లిపాల ద్వారా మాత్రమే రక్షణ లభిస్తుందని తెలియజేయాలన్నారు తల్లిపాలలో ఉండే పోషకాలు తల్లి బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. తల్లిపాలు మాత్రమే నవజాత శిశువులకు అయోడిన్ పొందేందుకు ఏకైక మార్గమన్నారు. శిశు మరణాలు, మెంటల్ రిటార్డేషన్, కుంగిపోయిన ఎదుగుదల ఎండిమిక్ గాయిటర్ హైపోథైరాయిడిజం మొదలైన వాటి ప్రమాదం నుండి తల్లిపాల ద్వారా మాత్రమే రక్షణ లభిస్తుందని తెలియజేయాలన్నారు ..తల్లిపాలు విశిష్టతను చాటిచెప్పేందుకు వైద్యుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో ర్యాలీలు, గృహా సందర్శనలు, గర్భిణీలకు సాముహిక సీమంతాలు, పోష్టికాహార పంపిణీ, ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ డిఆర్ఓ ఎం.లక్ష్మి నరసింహం, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి ఎస్ కె రుక్సానా డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి సర్కారు ముందడుగు

### -సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో గద్దె క్రాంతి



**విజయవాడ, ఎల్లో సింగం**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వపాలన ముందడుగు వేస్తుందని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొనారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో 6వ డివిజన్ లో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెడుతుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులలో ఉన్నప్పటికీ కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా పెద్ద మొత్తంలో ఇన్ని లక్షల మందికి సంక్షేమం అందిస్తున్న ఘనత చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం, పింఛను పెంపు, డి.ఎస్సి నియామకాలు, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ పథకం వంటివి విజయవంతంగా అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి సూపర్ హామీలన్నిటిని పూర్తిస్థాయిలో అమలు చేయబోతున్నామన్నారు. గత వైకాపా పాలనలో అభివృద్ధి ఊసే లేదని, అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని గద్దె క్రాంతి కుమార్ అన్నారు.

**వైద్య ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం**

తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఆరో డివిజన్ చెందిన ముస్లిం మహిళ జుబేదా బేగం కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 10,000 ఆర్థిక సహాయాన్ని గద్దె క్రాంతి కుమార్ సొంత నిధులు అందజేశారు. అలాగే నాలుగో డివిజన్ వరలక్ష్మి నగర్ కు చెందిన దువ్వూరి మాణిక్యంకు మందులు నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జాస్తి సాంబశివరావు, పడాల గంగాధర్, పల్లి దుర్గాప్రసాద్, మొకర గురునాథం, వద్ది సుబ్బారావు, కందుబోతు దుర్గారావు, సగరపు అప్పారావు, పెరికల రాఘవ, వనుము దుర్గారావు, పి.నాగు తదితరులు పాల్గొన్నారు

## విజయనగరం 41 వడివిజన్‌లో 'సుపరి పాలనలో  తొలి అడుగు





**విజయనగరం : ఆగస్టు 4::ఎల్లో సింగం న్యూస్**

"సుపరి పాలన లో తొలి అడుగు "లో భాగంగా సోమవారం నాడు మన 41 వడివిజన్ గొల్లవీధి లో ఇంటింటికి వెళ్లి, సంవత్సరం కాలంలో మన ప్రభుత్వం వచ్చి చేసిన అభివృద్ధి కార్యక్రమలను ప్రజలుకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డివిజన్ ఇంచార్జ్ శ్రీమతి అనురాధ (బేగం ), క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలీ (మను ) డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరువ్వడం జరిగింది.మన ప్రభుత్వం వచ్చి చేసిన అభివృద్ధి కార్యక్రమలను ప్రజలుకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డివిజన్ ఇంచార్జ్ శ్రీమతి అనురాధ (బేగం ), క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలీ (మను ) డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరువ్వడం జరిగింది.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక

## -ఎమ్మెల్యే ,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శిరీష దేవి





దేవిపట్నం ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ అన్ని వేళలా ముందు అడుగులో ఉంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి అన్నారు. మండలంలోని ఇందుకూరు పేటలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం పార్టీ అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ పర్యవేక్షణ లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉన్న కార్యకర్తలను ఎప్పటికీ మర్చిపోకుండా పార్టీ లో వారికి సముచిత స్థానం ఉంటుందని అన్నారు. అలాగే ప్రతీ కార్యకర్తల అభిప్రాయం మేరకు కమిటీ లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రజాభిప్రాయం మేరకు సముచిత స్థానాలు అందుతాయని పేర్కొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యేలు ఎస్. వెంకటేశ్వరావు, చిన్నం బాబు రమేష్ తదితరులు మాట్లాడుతూ పార్టీ విధి విధానాలు పై అవగహన కల్పించారు. మరో ఎన్నికల పరిశీలకులు నారాయణ స్వామి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సామరస్యంగా ఉండాలని కచ్చితంగా సమర్దులైన వారికి పార్టీలో అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్ష పదవికి పోటీ ఉండటంతో అందరి అభిప్రాయం సేకరణతో తరువాత సామరస్యంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టా మెహర్ బాబా గౌడు క్లస్టర్ ఇంచార్జి కుంజం శివ, ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ కోసు అచ్చిబాబు, ముచ్చు చిన్ని సీనియర్ నాయకులు మాగాపు బాబురావు, తైలం గంగాధర్, దాకారపు సత్యనారాయణ, కె.పోశమ్మ రేలంగి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖులును కలిసిన గోవా గవర్నర్









న్యూఢిల్లీ :: ఎల్లో సింగం న్యూస్

గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు కేంద్ర మంత్రులను ఈరోజు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసిన గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు .

## కానుమోలు లో రిసర్వే సదస్సు

హనుమాన్ జంక్షన్ :



బాపులపాడు మండలం కానుమోలుగ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రీ సర్వే సదస్సు నిర్వహించారు. ఇటీవల సర్వే సిబ్బంది గ్రామంలో రీ సర్వే నిర్వహించి భూముల రికార్డుల్లో మార్పులు, చేర్పులు చేపట్టారు. సోమవారం నిర్వహించిన సదస్సులు సర్వే వివరాలను రైతులకు అందజేశారు. మండల సర్వే డీటీ రాజేంద్ర ఆధ్వర్యంలో 14 మంది గ్రామ సర్వేయర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇటీవల నిర్వహించిన రీ సర్వేలో వచ్చిన భూముల వివరాలను రైతులకు అందించారు. రీసర్వే సందర్భంగా పలువురు రైతులకు చెందిన భూముల పరిమాణంలో హెచ్చుతగ్గులు రావడంతో రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. రైతుల అభ్యంతరాలను పరిశీలించి రికార్డుల్లో పొరపాట్లు ఉంటే వాటిని సరి చేస్తామని ఈ సందర్భంగా డిటి రాజేంద్ర తెలిపారు.

## పీ 4 పాలసీ పై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.,...



పీ 4 పాలసీపై బొబ్బిలి పట్టణ, నాలుగు మండ లాల అధికారులతో బొబ్బిలి కోటలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే బేబినాయన పీ 4 పాలసీపై సమీక్ష సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన అధికారులతో మాట్లాడు తూ ఇప్పటివరకు ఎంత మంది బంగారు కుటుం బాలు ఎంపిక అయినవి అడిగి తెలుసుకున్నారు. తుది జాబితాను ఒక వారం రోజులలో ఖరారు చేసి అందజేయమని అధికారులకు ఎమ్మెల్యే బేబినాయన సూచించా రు. అవసరమైన చోట గ్రామసభల ద్వారా బం గారు కుటుంబాలను ఎంపిక చేయాలని అన్నారు, అలాగే ఎంపి కలో ప్రభుత్వం ఇచ్చిన అంశాలను పరిగణనలో కి తీసుకోవాలని ఎమ్మె ల్యే బేబినాయన సూచించారు.నాలుగు మండలాల తహశీల్దార్లు లు, ఎంపీడీవో లు బాద్యత వహించాలని కోరారు.2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని లేకుండా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఒక ప్రతిష్టాత్మక మైన కార్యక్రమం ఈ జీరో పావర్టీ పీ 4 పాలసీ అని అన్నారు. పీ 4 పా లసీ ద్వారా, కుటుంబ స్థాయిలో సాధికారత ను నిర్ధారించడం దీని లక్ష్యమని చెప్పారు, ఇళ్ల స్థలాలు ఇవ్వడం, ఇళ్లు నిర్మించడం, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం, 100 శాతం కుళాయి నీటి కనెక్షన్‌లను నిర్ధారించడం, ఎల్‌పీజీ కనెక్షన్‌లు మరియు నమ్మకమైన విద్యుత్ సరఫరాను పైకప్పు సౌర సంస్థాపనలకు ప్రోత్సా హకాలతో అందించడం, అన్ని గృహాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం మరియు ప్రతి కుటుంబంలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా ఇది సాధించబడు తుం దన్నారు..ఈ చొరవ కిం ద, లబ్ధిదారులైన ఆర్థికం గా బలహీనమైన కుటుం బాలను 'బంగారు కుటుంబం అని పిలుస్తా రు, అయితే సంపన్న విరాళాలిచ్చేవారిని 'మార్గదర్శులు' (గైడ్‌లు) అని పిలుస్తారని అధికా రులకు ఎమ్మెల్యే బేబినా యన వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న అ న్ని ప్రభుత్వ శాఖల అ ధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు రాకుండా పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్, కమిషనర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం,



నగరంలో పారిశుద్ధ్య పనులను ఫిర్యాదులు రాకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, కమిషనర్(%ఖీ.ూ.జ%) పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. ఐవీఆర్ఎస్ లో పూర్ పెర్ఫార్మన్స్ ఉన్న మఠం వీధి సహా పలు ప్రాంతాలలో సోమవారం నగర ఆరోగ్యశాఖాధికారి వినూత్నతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఎన్ని గృహాలు ఉన్నది.? ఎంత మంది పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ మరియు సైడ్ డ్రెయిన్ల నిర్వహణ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు. ఇంటింటికి చెత్త సేకరణ నూరుశాతం జరగాలన్నారు. వారానికొకసారి ప్రతి వీధిలో పూడికతీత పనులు చేపట్టాలని, డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలు ఉంటే పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమన్వయం చేసుకుని తొలగించాలని ఆదేశించారు. డ్రైనేజీ కాలువల్లో పైపులు, ఇతరత్రా ఆటంకాలు ఉంటే ఇంజనీరింగ్ విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించాలని సూచించారు. ఇకపై ప్రతివారం ఐవీఆర్ఎస్ జరుగుతుందని.. కావున పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ప్రజలు కూడా వ్యక్తిగతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకుంటేనే నగరం మరింత సుందరీకరణ దిశగా అడుగులు వేస్తుందని ఈ సందర్భంగా సూచించారు. నగరంలోని ప్రతిఒక్కరికీ ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ ముందుకు వెళుతున్నట్లు తెలియజేశారు.

# శ్రీ దాడితల్లి కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

బొబ్బిలి పురపాలక పరిధిలో గల గొల్లపల్లి 10వ వార్డు అంబేద్కర్ కాలనీలో గొల్లపల్లి గ్రామ ప్రజల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ గొల్లపల్లి దాడితల్లి అమ్మ వారి పేరు మీదుగా శ్రీ దాడితల్లి కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో బొ బ్బిలి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిష త్ డైరెక్టర్ రౌతు రామ మూర్తి నాయుడు, పట్ట ణ టీడీపీ అధ్యక్షులు గెం బలి శ్రీనివాసరావు లు పాల్గొని కొబ్బరి కాయ లు కొట్టి భూమి పూజలు చేశారు.ఈ కార్యక్రమం 10 వ వార్డు కౌన్సిలర్ కాకల గోవింద మ్మ మరియు మాజీ కౌన్సిలర్ కాకల వెంకట రావు మరియు 10 వ వార్డు పెద్దల ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా 10 వ వా ర్డు మాజీ కౌన్సిలర్ కా కల వెంకటరావు మా ట్లాడుతూ ఈ స్థలంలో దాడితల్లి అమ్మవారి పేరు మీదుగా శ్రీ దాడితల్లి కమ్యూనిటీ హాలును కట్టాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రయ త్నాలు చేస్తున్నప్పటికీ, అవి నెరవేరలేదని అన్నారుచాలాసార్లు ఈ స్థలం కోసం గ్రామస్థులు అందరూ కలిసి ఎన్నో పోరాటాలు చేసామని తెలియజేశారు.





కూటమి ప్రభుత్వం వచ్చిన తరు వాత బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన వారి సహకారంతో నేడు ఇక్క డ దాడితల్లి కమ్యూనిటీ హాల్ ను కట్టుకోవడానికి అవకాశం దొరికిందని అన్నారు.స్థలం కోసం పోరాటం చేసిన గ్రామ పెద్దలకు మరియు మహి ళలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియ జేశారు.ఈ కమ్యూనిటీ హాల్ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉపయోగ పడాలని ఈ సందర్భం గా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదా లు తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళలు కంచెర్ల లక్ష్మి, పప్పల భవానమ్మ,స ునీతమ్మ, అన్నపూర్ణమ్మ, పైల సరో జనమ్మ,మండల రత్నా లమ్మ, కర్రి మంగమ్మ లు మాట్లాడుతూ ఈ స్థలం కోసం ఎంతో పోరాటం చేశామని,ఈ స్థలం గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా శ్రీ దాడితల్లి కమ్యూనిటీ హాల్ పేరు తో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నామని తెలియజేశారు. ఎటువంటి భేదాభిప్రా యాలు లేకుండా, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు దీని వినియోగించుకునే విధంగా పెద్దలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఇది అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సావు కృష్ణమూర్తి నాయుడు, కురిమెల్ల మధుబాబు, దమలపాటి జోగారావు, దాసరి రమణ ,దమ్మా సత్తి బాబు, రాంబార్కి రాజగోపాలరావు,దేశెట్టి చిన్నారావు, ముళ్ళు నరసింహులు,పిరిడి ఈశ్వరావు,గొర్లి కృష్ణ, తిరామారెడ్డి ప్రసాద్,రౌతు దామోదరావు,కూరాకుల పెద్దలు మామిడి వెంకటి, కంచెర్ల ప్రసాద్ గొల్లపల్లి గ్రామంలో గల అన్ని కులాలు పెద్దలు, మహి ళలు, యువత పెద్ద స్థాయిలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర గ్రంథా లయ పరిషత్ సభ్యుడు గా నియమితులైన రౌతు రామమూర్తి నాయుడు ను గొల్లపల్లి గ్రామ ప్రజలు సత్కరించారు...

### శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

- ఆలయ అధికారులు, సంబంధిత అధికారులు, దాతలు, ముఖ్య నాయకుల తో దేవాలయ మండపంలో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే
- బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి మీ అందరి సహకారం ముఖ్యం ఎమ్మెల్యే
- ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి .
- వచ్చే భక్తులకు త్రాగునీరు, అన్నదాన కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లను లోటు లేకుండా చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే
- ఏ అధికారి ఏ రకంగా చర్యలు చేపట్టాలో దిశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే



పాకాల ఆగస్టు 4/ఎల్లో సింగం

ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సొంత మండలంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించినున్న ఆడికృత్తిక బ్రహ్మోత్స వాలు ఘనంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని అంతేకాకుండా ఇది దైవకార్యం కావడంతో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే తెలిపారు.ఆడికృతిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు స్వీకరించిన ఎమ్మెల్యే.వచ్చే భక్తులకు తాగునీరు, అన్నప్రసాదం సౌకర్యం కల్పించాలిఆలయం పరిసరాల చుట్టూ శానిటేషన్ చేయించాలి, ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి పోలీసు యంత్రాంగం ఆలయం వద్ద ఎలాంటి అవాంఛ నీయమైన సంఘటనలు చోటుచేసుకు ఆలయం పరిసరాల చుట్టూ శానిటేషన్ చేయించాలి, ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి పోలీసు యంత్రాంగం ఆలయం వద్ద ఎలాంటి అవాంఛ నీయమైన సంఘటనలు చోటుచేసుకు పోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఆడుకృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులకు, మండల స్థాయి అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో అధికారులు, ఇతర శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొలుసు పార్థసారథి



తిరుమల, ఎల్లో సింగం

సోమవారం గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సమేతంగా తిరుమల స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో వర్షపాతం నమోదైనందున రిజర్వాయర్లన్నీ నిండి నీళ్లతో కళకళలాడుతున్నాయని, అలాగే రైతులు కూడా వ్యవసాయం పాడి పాడిపంటలు బాగుండాలని భగవంతున్ని ప్రార్థించానని అన్నారు. అలాగే గౌ. ముఖ్యమంత్రి ఆలోచన దృష్ట్యా 2047 విజన్ ఏదైతే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా రాష్ట్రంలోని యువత అందరూ అభివృద్ధి చెందాలనే దిశగా తపిస్తున్నారని ఆయన కల నెరవేరాలని భగవంతున్ని ప్రార్థించానని అన్నారు. అదే కాకుండా రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్వేషాలు ప్రబలకుండా, ఎవరైనా విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా అటువంటి ప్రయత్నాలను భగవంతుడు అణగదొక్కే ప్రయత్నం చేయాలని ప్రజలందరూ వారి వారి కుటుంబాలలో శాంతియుత జీవనం గడపాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అన్నారు.

# బాలల హక్కులకు రక్షణ కల్పించాలి

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

సోమవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ రాజమహేంద్రవరం నందు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ ఎస్.శ్రీగౌరీ మాట్లాడుతూ లైంగిక వేధింపుల నిర్మూలన వ్యతిరేక చట్టం -2012 గురించిన విషయాలను గుడ్ టచ్ మరియు బాడ్ టచ్, లైంగిక వేధింపుల ఎదురయినప్పుడు ఎలా వాటిని ఎదుర్కోవాలి అని విషయాలను గురించి వివరించడం జరిగింది. , కనీస వివాహ వయస్సు అబ్బాయికి 21 సంవత్సరాలు, అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా వివాహం జరిపిస్తే అది బాల్యవివాహం అవుతుందని ఈ విధంగా జరిగిన బాల్యవివాహానికి ఎవరైతే సహకరిస్తారో, చేస్తారో, చేయడానికి ప్రయత్నిస్తారో వారిపై బాల్యవివాహ



నిషేధ చట్టం-2006 ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండూ విధించ బడతాయని తెలియజేసారు. లేదా చైల్డ్ హెల్ప్ లైన్ -1098 అనే నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పనిచేయని ఫోన్లో మాకొద్దు



సీతంపేట ఆగస్ట్ 4 (ఎల్లో సింగం) :

తల్లులకు,పిల్లలకు ఫేస్ యాప్ ద్వారా అప్లోడ్ యడం సిగ్నల్ లేక కష్టమవుతుందనికార్యకర్తలు, తల్లులు స్థానిక సిడిపిఒకార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారుసిగ్నల్ లేక చాలా వర్క్ ఇబ్బందిపడుతున్నామని సిగ్నల్ వద్దకే తల్లులకుపిల్లలకు తీసుకువెళ్లాలి పరిస్థితినెలకొందన్నారు. అనంతరం సిడిపిఒసిమ్మలమ్మకు వినతి పత్రం సమర్పించారు.కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులుపార్వతి, అంజలి, దర్శిమి, అరుణతదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు దేవుడితో సమానం : యార్లగడ్డ

## రాజధాని అభివృద్ధిలో వైద్యులు భాగస్వాములు కావాలి

గన్నవరం : (ఎల్లో సింగం)

దైవం మనిషికి ప్రాణం పోస్తే ఆ వ్యక్తి ప్రాణం పోకుండా కాపాడి పునర్ జీవితాన్ని ఇచ్చే శక్తి వైద్యులకు మాత్రమే ఉందని, అందుకే మన సమాజంలో వైద్యులను దైవం భావిస్తారని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని చిన్నఆవుటపల్లి గ్రామంలో గల పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల ఆవరణలో వారం రోజులపాటు జరిగే ఆరోగ్య అవగాహన ప్రదర్శన ను సోమవారం ఉదయం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యులు కేవలం డబ్బు సంపాదన కోసమే కాకుండా మానసిక తృప్తి కోసం పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎంతోమంది వైద్యులు పేద రోగులకు ఉచితంగా వైద్య సాయం చేస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. వైద్యులకు అనునిత్యం ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని వాటిని ధీటుగా ఎదుర్కొని రోగుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో వైద్యులు తమ వంతు సహకారం అందించాలన్నారు. రాష్ట్రంలో అధునాతన వసతులతో కూడిన వైద్యశాలలు అందుబాటులో లేకపోవడంతో రోగులు హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాలకు తరలి వెళ్లి వైద్య చికిత్సలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ చదువుకుంటున్న వైద్య విద్యార్థులు ప్రపంచంలో మేటి రాజధానిగా నిలవబోతున్న అమరావతి ప్రాంతంలో వైద్యశాలలు ఏర్పాటు చేసి అమరావతిని అమరావతి ప్రాంతంలో వైద్యశాలలు ఏర్పాటు చేసి అమరావతిని మెడికల్ హబ్ గా చేసే ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నాలు చేయాలని కోరారు. ఏ వృత్తిలో అయినా గెలుపుకు దగ్గర దారులంటూ లేవన్న యార్లగడ్డ హార్డ్ వర్క్ ద్వారానే గెలుపు సాధ్యమని స్పష్టం చేశారు. 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సిద్ధార్థ అకాడమీ లాభాపేక్ష లేకుండా నేడు 20 విద్యాసంస్థలతో, ప్రతి ఏటా 26 వేల మంది విద్యార్థులకు విద్యను అందించటం అభినందనీయమన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాఠశాలలు, కళాశాలలను అకాడమీ తీసుకుని వాటికి పూర్వవైభం తీసుకురావటానికి కృషి చేయాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం అభినందనీయమని దీన్ని నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని అధ్యాపకులను విద్యార్థులను ఈ సందర్భంగా యార్లగడ్డ అభినందించారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు మలినేని రాజయ్య మాట్లాడుతూ యార్లగడ్డ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్న యార్లగడ్డను ఏదైనా పని అడిగితే ఆపని పూర్తి అయ్యేవరకు ఫాలోఅప్ చేస్తారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ మేజర్ భీమేశ్వరరావు, డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కోశాధికారి సూర్రెడ్డి వెంకటేశ్వరరావు, కళాశాల ఏవో అనిల్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామోజీరావు,తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన ఆసాంతం తిలకించిన యార్లగడ్డ విద్యార్థులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## పులివెందుల జడ్పిటిసి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### ఎర్రిపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత

పులివెందుల నియోజకవర్గం పులివెందుల మండలం ఎన్డీఏ కూటమి జడ్పిటిసి అభ్యర్థిగా మారెడ్డి లతా రెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని మంత్రి సవితమ్మ ప్రజలను కోరారు. పులివెందుల మండలం ఎర్రిపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ,ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి ,జెడ్పిటిసి అభ్యర్థి లతా రెడ్డి గారితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి సవితమ్మ గారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థిగా లతా రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## ఆగస్టు 12న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

**-1-19 ఏళ్ల పిల్లలకు ఉచిత ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**

**-పిల్లలు, కిశోర బాలలలో నులి పురుగుల నిర్మూలనే లక్ష్యం**

**-జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

రాజమహేంద్రవరం, (ఎల్లో సింగం)

పిల్లలు మరియు కిశోర బాలలలో నులి పురుగుల నిర్మూలనే లక్ష్యంగా ఈ నెల 12న జిల్లావ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. సోమవారం ఉదయం బొమ్మూరు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆల్బెండజోల్ ప్రచార గోడపత్రికను జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, నులి పురుగులు సోకిన పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి తగ్గడం, నిదానమైన శారీరక వృద్ధి, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఈ సమస్యల నివారణకు ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం ఆగస్టు 12న జిల్లా వ్యాప్తంగా మొదటి విడతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. 1-5 ఏళ్ల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో, 6-19 ఏళ్ల పిల్లలకు పాఠశాలలు, కళాశాలలలో ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. పాఠశాలకు వెళ్లని లేదా ఇతర




పిల్లలకు కూడా అంగన్వాడీ కేంద్రాల ద్వారా మాత్రలు అందుబాటు లో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.మాత్రల మోతాదులు: 1-5 ఏళ్ల పిల్లలకు %-% 200 మి.గ్రా. , 6-19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు -400 మి.గ్రా.ఈ మాత్రలను ఆహారం తీసుకున్న 30 నిమిషాల తర్వాత ఇవ్వాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను స్థానిక అంగన్వాడీ, పాఠశాల, కళాశాలకు తీసుకెళ్లి డివార్మింగ్ మాత్రలు మింగేలా చూడాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 12న డివార్మింగ్ చేయబడని పిల్లలకు %- ఆగస్టు 20న "మాప్-అప్ డే" రోజున ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డిఆర్ఓ టి.సీతారామ మూర్తి, డిఎంహెచ్ఓ కె వెంకటేశ్వర రావు, డిసిఎచ్ఎస్ పద్మ, డీఎస్పీ భవ్య కిషోర్, తదితర

## మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రాత్రిపూట విధులు రద్దు చేయాలి!

## -సిఐటియు డిమాండ్!

సీతంపేట ఆగస్ట్ 4 ఎల్లో సింగం :




పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రాత్రిపూట నిబంధనలకు విరుద్ధంగా విధులు అప్పగించడం వలన అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, వీరికి కనీస ప్రమాద నివారణ చర్యలు మున్సిపల్ యంత్రాంగం చేపట్టడం లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ, కోశాధికారి జీ వీ రమణ విమర్శించారు.... సోమవారం పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టి అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సాలూరు ,పాలకొండ పక్క జిల్లాలోని బొబ్బిలి పట్టణాలలో రాత్రిపూట పారిశుధ్య పనులు చేపట్టడం లేదని,కేవలం పార్వతిపురంలోనే ఈ విధానాన్ని ప్రవేశపెట్టడం కార్మికులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఇప్పటికే కార్మికులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని , ఇది కేవలం అనాలోచితమైన పనులు కేటాయింపని తక్షణమే రాత్రిపూట విధులను రద్దుచేసి యధావిధిగా పగటి పూట విధులను కార్మికులకు అప్పగించాలని డిమాండ్ చేశారు, లేనియెడల ఈ సమస్యపై మున్సిపల్ కార్మికులను ఐక్యం చేసి పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి సూరిబాబు, మున్సిపల్ యూనియన్ నాయకులు బి బాల, భాను ప్రసాద్, మహేంద్ర, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నేడు ఏఎంసీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన తెర్లాం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నర్సుపల్లి వెంకట్ నాయుడు తో పాటు పాలకవర్గ సభ్యులు మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన, మాజీ ఎమ్మెల్యే, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు పాల్గొనున్నారు...



# గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న ఆప్కాబ్

**- సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి..ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే లక్ష్యం**

**- సాంకేతిక ప్రగతితో సహకార బ్యాంకుల సేవలను ప్రజలతో మమేకం చేసే దిశగా అడుగులు**

**-ఘనంగా ఆప్కాబ్ 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు**

**-ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి/ విజయవాడ (ఎల్లో సింగం)

ఆప్కాబ్ రాష్ట్రంలోని సహకార రంగాన్ని బలోపేతం చేస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నాడి వంటి సేవలందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. విజయవాడలో గవర్నర్ పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ (%ఆప్కాబ్%) 62వ స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా ప్రయోజనం పొందుతున్న రైతులకు, మహిళా సమాఖ్యలకు, యువతకు, సహకార సంఘాల సభ్యులకు, అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పెట్టుబడుల కోసం సకాలంలో రుణాలు అందిస్తూ, వ్యవసాయ అభివృద్ధికి ముఖ్య భుజంగా ఆప్కాబ్ నిలుస్తోందని తెలిపారు. సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి, ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ బ్యాంకు వ్యవస్థ పట్ల ప్రభుత్వం సంపూర్ణ నిబద్ధతతో ఉందని, సాంకేతిక ప్రగతితో సహకార బ్యాంకుల సేవలను మరింత ప్రజలతో మమేకం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డిసీసీబి, పిఏసిఏస్, ఆప్కాబ్‌లు వంటి సంస్థలు కమర్షియల్ బ్యాంకులు రాని గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నాయని కొనియాడారు.

**పేద వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ**

గ్రామాల్లో పేదవారికి ఆర్థిక తోడ్పాటు ఇవ్వడం, వారి అభివృద్ధికి ఆప్కాబ్ వ్యవస్థ ఎంతో దోహదం చేసిందన్నారు. ఈ విషయాన్ని మనందరం గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఒకప్పుడు కేంద్రంలో ఈ వ్యవస్థకి వీడిగా మంత్రిత్వ శాఖ ఉండేది కాదని, 2014లో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ శాఖ యొక్క విలువలను తెలుసుకొని ఒక ప్రత్యేకమైనటువంటి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు వ్యవసాయం, కోపరేటివ్ అని ఈ రెండు రంగాలను అభివృద్ధి చేయాలంటే ఆర్థికంగా వారికి సహాయం చేయాలని, ఆర్థికంగా సహాయం చేయాలంటే ఆప్కాబ్ చాలా ముఖ్యమైనటువంటి వ్యవస్థగా రూపుదిద్దుకోందని తెలిపారు. ఒకప్పుడు రుణాలు ఇవ్వడానికి మాత్రమే ఉపయోగించుకునే ఆప్కాబ్ నేడు రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందిస్తూ మరొక ముందడుగు వేసి మెడికల్ షాపులు, పెట్రోల్ బంకులు నిర్వహణ వలన ఈ వ్యవస్థ బోలోపేతానికి చాలా ఎక్కువగా కృషి చేస్తున్నామని అన్నారు.

**విజనరీ నేత చంద్రబాబుతోనే టెక్నాలజీ సాకారం**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడైనా సరే టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలు చేయాలన్నా, సరికొత్త టెక్నాలజీని ప్రజలకు పరిచయం చేయాలంటే విజనరీ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అమలు జరిగిందన్నారు. గతంలో పేదవాడికి సహాయపడినటువంటి ఈ వ్యవస్థకు జవాబుదారీతనం లేక, సరైన రికార్డ్స్ లేకపోవడం వల్ల పలు అవినీతి కార్యకలాపాలు జరిగాయని, అందుకే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ మూడు వ్యవస్థల్ని




కంప్యూటరైజేషన్ చేయాలని నిర్ణయం తీసుకుని సీఎంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే పీఏసీఎస్ లను కంప్యూటరైజేషన్ చేయడం జరిగిందన్నారు. కమర్షియల్ బ్యాంక్స్ అన్నీ కూడా నేడు కంప్యూటరైజేషన్ అయిన కారణంగా మనం ఎందుకు చేయలేకపోతున్నామని భావించి కేంద్ర ప్రభుత్వ సహాకారంతో ఈ మహాయజ్ఞాన్ని పూర్తిచేసామన్నారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి ఆడిటింగ్ పని పూర్తవ్వగానే ఆన్లైన్లో ట్రాన్సాక్షన్స్ అదే విధంగా కొత్తగా మెంబర్స్ ను చేర్చుకునే కార్యక్రమాన్ని డీసీసీబీ, పీఏసీలు మొదలుపెట్టాలని సూచించారు. ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా ఒక మెంబర్ గా సొసైటీలో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

**డ్రాక్రా గ్రూప్ లావాదేవీలు జరిగేలా ప్రత్యేక చర్యలు**

రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక భరోసాను ఇచ్చేందుకు డ్వాక్రా వ్యవస్థని సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టారని నేటికి ఆ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. దేశానికి ఒక ఆదర్శవం తమైనటువంటి వ్యవస్థగా తయారు చేసి, దాదాపుగా కోటి మంది మహిళలు ఈ వ్యవస్థలో దేశానికి ఒక దాదాపుగా కోటి మంది మహిళలు ఈ వ్యవస్థలో దేశానికి ఒక ఆదర్శవం తమైనటువంటి వ్యవస్థగా తయారు చేసి, దాదాపుగా కోటి మంది మహిళలు ఈ వ్యవస్థలో భాగస్వామ్యులుగా ఉంటూ 42 వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే ఈ లావాదేవీలు ఎక్కువగా ప్రైవేట్ బ్యాంక్స్ లో జరుగుతున్నాయని, ఆప్కాబ్ బ్యాంకులలో మరింత వేగంగా ట్రాన్ఫర్స్ అయ్యేలా, డ్రాక్రా లావాదేవీలు జరిగేలా చర్యలు చేపట్టేందుకు సీఎం చంద్రబాబు తో మాట్లాడి ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ బ్యాంక్ ల కంటే తక్కువగా మహిళలకు తక్కువ వడ్డీకి రునాలు అందేలా పూర్తిస్థాయిలో కృషి చేద్దామని అన్నారు. అందరం కలిసికట్టుగా ఈ రంగాన్ని పూర్తిగా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. %ఆప్కాబ్% సేవలు రాష్ట్ర అభివృద్ధిలో అమూల్యమైనవని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ జీ వీరాంజనేయులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, ఆర్పీఎస్ అమర్ బాబు, ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్ రెడ్డి , నాబార్డ్ సీజీఎం గోపాల్ , జిల్లాల డిసిసిబి చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

**-మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



ప్రకాశం / సింగరాయకొండ, (ఎల్లో సింగం)

పేద విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లో విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల సహకారంతో ఉచిత మెటీరియల్స్ మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ%ా%. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు రాష్ట్రంలోని గురుకులాల్లో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు మూడు నుంచి 10కి పెంచామన్నారు. ఐఐటి, నీట్ లో తృటిలో అర్హత కోల్పోయిన ఎస్సి, ఎస్టీ గురుకులాల వద్యార్థులకు ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఈ లాంగ్ టర్మ్ కోచింగ్ శిక్షణకు నారాయణ విద్యాసంస్థలు తమస్టాప్ ను ఉచితంగా ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ, మరియు ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కి స్టాఫ్ ని ఇచ్చినందుకు మంత్రి నారాయణకు మంత్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇరిగేషన్ కార్యాలయం ఎదుట చివర గ్రామాల ఆయకట్టు రైతులు ఆందోళన

సీతంపేట ఆగస్ట్ 4 (ఎల్లో సింగం)

ఆయకట్టురైతులు తరపున అభ్యుదయరైతుఖండాపు ప్రసాద రావు వినతిపత్రం అంద జేశారు. సాగునీరు ఎప్పుడు ఇస్తారు? సాగునీరు ఇవ్వకుంటేక్రాఫ్ హాలిడే ప్రకటించండి అని నిలదీశారు. రేపు సాయంత్రంసాగునీరు పాలకొండ ప్రాంతానికి వచ్చే విధంగా చర్యలు చేపడతామనిహామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటుదాసు అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది




రైతుల ఆందోళన చేస్తున్నారని,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో తోటపల్లి ఎడమ కాలువఆయకట్టు రైతులు అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టినసందర్భంగా జూన్ 4వ తేదీన, సభ కలెక్టరు సమక్షంలో రైతుసంఘాలతో జాయింట్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో తోటపల్లి ఎడమ కాలువఆయకట్టు రైతులు అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టినసందర్భంగా జూన్ 4వ తేదీన, సభ కలెక్టరు సమక్షంలో రైతుసంఘాలతో జాయింటసమావేశం జరిపారని, ఆ సందర్భంగా షట్టర్లుబాగు చేస్తామని, పూడికలు తీస్తామని, లస్కర్లని32 మందినినియమిస్తామని, ఖరీఫ్ సీజన్ కు సాగునీరు అందించే విధంగా చర్యలుచేపడతామని, హామీ ఇచ్చినప్పటికీ చర్యలుచేపడతామని, హామీ ఇచ్చినప్పటికీ అధికారులు నేటికీ హామీలు అమలుచేయకపోవడం శోచనీయమైన చర్యని, ప్రస్తుతం సాగునీరు అందించేవిధంగా చర్యలు చేపట్టాలని, శాశ్వత పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్రైతు సంఘం అన్ని గ్రామాల్లో పర్యటించి ఆందోళన తీవ్రతం చేస్తామని ప్రభుత్వానిక ి హెచ్చరించారు .రాయబారాలకు వినతిపత్రాలుపరిష్కారం చేసే రోజులు కావని, తోటపల్లి ఎడమ కాలువ ఆయకట్టురైతులందరూ అనుబంధాలతో నిమిత్తం లేకుండా ఐక్య పోరాటాలద్వారా సాధ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకొండరుద్రపేట ఓని, లంబూరు తదితర గ్రామాల నుండి ఆయకట్టు రైతులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతుల ఆందోళన కో మద్దతుగా సిఐటియుజిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్యం

**-ఆస్పత్రి అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలి**

**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్**

పాలసముద్రం, (ఎల్లో సింగం)
రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు పేదలకు అందించాలని, ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యేతోకలిసిమంత్రివర్యులు పాల్గొన్నారు, పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు అనంతరంభారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ (హెచ్‌సిసిబి), ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరులో తమ సమగ్ర సీఎస్ఆర్ కార్యక్రమం ప్రాజెక్ట్ షైన్ కింద హెచ్‌సిసిబి కార్యక్రమాలలో భాగంగా వర్చువల్ విధానంలో మంత్రి చేతుల మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చౌడేపల్లె, శాంతిపురం, తవణంపల్లె, పాలసముద్రం, బుగ్గ అగ్రహారం మరియు బైరెడ్డిపల్లె గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది.పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి ఆవరణలో జరిగిన సమావేశంనందు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమంత్రి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే థామస్, కోకో కోలా కంపెనీ ప్రతినిధిహిమాన్షు ప్రియదర్శన్, శివారెడ్డి, ఆర్డిఓ అనుపమ, డాక్టర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 ఆర్థిక సంఘం నిధులతో 3500 విలేజ్ లెవెల్ హెల్త్ క్లినిక్లు పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు సుమారు1095 కోట్ల రూపాయలు నిధులు పనులు చేపట్టడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు త్వరలో టెండర్ పక్రియ పూర్తి చేసి నిర్మాణం పనులు వేగవంత చేయడం జరుగుతుందని తెలిపారు ఆంధ్రప్రదేశ్‌లో సమాజ అభివృద్ధికి పూర్తి నిబద్ధతను చూపుతున్న హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్‌ను నేను అభినందిస్తున్నాను. ఆరోగ్య సంరక్షణ సదుపాయాల లభ్యత , పారిశుధ్యం , నైపుణ్య అభివృద్ధి వంటి కీలకమైన రంగాలపై వారి దృష్టి నేరుగా స్వావలంబన ఆంధ్రప్రదేశ్ అనే మా ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుంది. వారి కార్యక్రమాలు గ్రామీణ ఆరోగ్యం, మహిళా సాధికారత , పర్యావరణ అనుకూల వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంకు అనుగుణంగా ఉన్నాయి . మా ప్రజారోగ్య కేంద్రాలను (పిహెచ్ సి ) ఆధునీకరించటం , స్వచ్ఛమైన తాగునీటిని పొందడం , స్వయం సహాయక బృందాలకు చురుకుగా మద్దతు ఇవ్వడం ద్వారా, హెచ్‌సిసిబి మన ప్రజల శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. ఇటువంటి బలమైనభాగస్వామ్యాలు మన ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభావవంతమైన , దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించడం జరుగుతుందని తెలిపారు, నా నియోజకవర్గంలో ధర్మవరంలో సుమారు 20 పాఠశాలలో వీరి సహకారంతో ఆర్ఓ ప్లాంట్ లు



నిర్మించడం జరిగిందని తెలిపారుప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 100 మందులు ఉన్నాయని తెలిపారు, త్వరలో కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భవన నిర్మాణం పనులు భూ పూజకు శ్రీకరం చుట్టడం జరుగుతుందని తెలిపారు,108,104, గత ప్రభుత్వం నిర్వీరామం చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ,108,104 వాహనాలను పటిష్టం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించుచున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని 108 వాహనాలు సిఎంసి ఆసుపత్రి నందు ప్రవేశించుటకు క్యాబినెట్ దృష్టికి తీసుకుని పోయి, అలాగే ఎన్టీఆర్ వైద్య సేవలు కూడా వేలూరు లోని సీఎం ఆసుపత్రి నందు అనుమతి కొరకు క్యాబినెట్ దృష్టికి తీసుకుని పోయి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు, రాబోయే రోజులలో నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు రావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే మానవ వనరుల శాఖామంత్రి లోకేష్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం మోహన్ కృష్ణ, శివారెడ్డి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# 49 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయుటకు శంకుస్థాపన

గుంటూరు, (ఎల్లో సింగం)
గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 1.49 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేయుటకు శంకుస్థాపన చేశామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గలోని 42 మరియు 43 డివిజన్లలోని విద్యా నగర్ మరియు వికాస్ నగర్ లలో సి.సి రోడ్లు మరియు హాట్ మిక్స్ బి.టి రోడ్లు నిర్మించుటకు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి గారితో కలిసి మేయర్ గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా ప్రాధాన్యతాక్రమంలో నిర్వహించుటకు ప్రణాళికలు సిద్దం చేశామన్నారు. దీనిలో భాగంగానే నేడు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42 మరియు 43 డివిజన్లలో 1.49 కోట్ల రూపాయలతో, స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలతో సి.సి రోడ్లు మరియు హాట్ మిక్స్ బి.టి రోడ్లు నిర్మించుటకు శంకుస్థాపన చేశామన్నారు. గుంటూరు నగరం అమరావతి రాజధానిలో భాగంగా ఉన్నందున గుంటూరు నగరాన్ని పూర్తి స్తాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియచేశారు. గుంటూరు నగరాభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకొని వెళ్తామని, వారి అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు.ఈ సందర్భంగా యం.యల్.ఏ గారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామని, స్థానిక కార్పొరేటర్ల అభిప్రాయాల మేరకు, వారు ప్రతిపాదించిన ప్రాంతాలలో ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్నిమోడల్ నియోజక వర్గంగా అభివృద్ధి చేస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రాంతాలలో డ్రైన్లు, రోడ్లు నిర్మిస్తున్నారు. అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో త్రాగు నీరు




మరియు పారిశుధ్య సమస్యలు లేకుండా నగర పాలక సంస్థ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.సదరు కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్ , చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరన

తిరుపతి, :(ఎల్లో సింగం)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో 12-08-2025 తేదీన అనగా మంగళవారం నాడు ఉదయం 8 గంటల నుంచి వెంకటగిరి లోని విస్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల(%ఎఱంజశీఖఝ +శీఱ్ ఐవస్త్రతీవవ జశీశ్రీశ్రీవస్త్రవ, ఎవఅఎ్ఝుస్త్రఱతీఱ%) నందు జరగబోయే జాబ్ మేళా కొరకు ఈరోజు లిముఖ్య అతిథులుగా శుభం బన్సల్ , జాయింట్ కలెక్టర్, తిరుపతి జిల్లా, వారి చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది.ఇందులో భాగంగా శుభం బన్సల్, జాయింట్ కలెక్టర్ వారు మాట్లాడుతూ జిల్లాలోని చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీలలో 500 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ



సద్వినియోగపర్చుకోవాలన్నారు.ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతి పైన పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు.గమనిక: జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెనుఈ కార్యక్రమంలో నరసింహులు, డిఆర్ఓ, తిరుపతి జిల్లా, టి.ఎన్.శోభన్ బాబు, పిడి ,డిఆర్డిఏ, తిరుపతి జిల్లా , సుశీల ,డిపిఓ,నారాయణరెడ్డి, డి ఎల్ డి ఓ అండ్ జి ఎస్ డబ్ల్యూ ఆఫీసర్, అరుణ్ కుమార్, ఏడి, సర్వే డిపార్ట్మెంట్, తిరుపతి జిల్లా, ఆర్. లోకనాథం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి,ఏ. గణేష్, జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్,ఏపీ ఎస్ ఎస్ డి సి తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in